


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 22 మార్చి 2026 | ■ 09 పేజీలు


'యా అల్లాహ్... తేరా రహీం వో కరం హమ్‌పర్ బర్సా.. నారయ తక్దీర్.. అల్లాహో అక్బర్..!' అంటూ సామూహికంగా ప్రార్థించారు.. నెలవంక దర్శనం నేపథ్యంలో రంజాన్ పర్వదినాన్ని శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు ముస్లిం సోదరులు. నూతన వస్త్రాలు ధరించారు. బంధువులకు, స్నేహితులతో కలిసి ఆత్మీయంగా అత్తర్లు చల్లుకున్నారు.. ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు ప్రవచనాలు చెప్పారు.. బంధువులు, మిత్రులకు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతరులు ముస్లీంలకు రంజాన్ ముబారక్ చెప్పారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో సందడి నెలకొంది.. ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక ప్రార్థనాల్లో పాల్గొన్నారు. మతాలకతీతంగా అలయ్ బలయ్ తీసుకుని తమది గంగా-జమున తెహజీబేనని చాటి చెప్పారు.



## అల్లాహు అక్బర్..

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్



### నాలుగు జిల్లాల్లో వేడుకగా రంజాన్ వేడుకలు..

■ ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు ■ ఎండ వేడిని కూడా లెక్క చేయకుండా ప్రార్థనలు..

■ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

.................. సమగ్ర వార్తలు, దృశ్యమాలిక లోపలి పేజీల్లో



### మహిళల అభివృద్ధికి

## ఇందిరా మహిళా శక్తి ద్వారా కృషి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

### జిల్లాలో గ్యాస్ సిలిండర్ల

## కొరత లేదు

**డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడితే చర్యలు**

**టీచర్స్ కాలనీలో అధికారుల దాడులు**

**ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు తగినంత గ్యాస్ నిల్వలో ఉండటంతో సరఫరా వ్యవస్థ సజావుగా కొన సాగుతోందని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.





### అమ్మ ఒడికి దూరమై

## అనాథగా పత్తి చేనులో పసికందు

■ కాగజ్‌నగర్‌లో అమానవీయ ఘటన ■ లోకం తెలియని పసికందుపై కనికరం లేనితనం

■ మృత్యువును జయించిన పసిప్రాణం ■ ముళ్లపొదల్లో విసిరేసినా చెక్కుచెదరని జీవం!

నవమాసాలు మోసి, ఊపిరి పోసిన అమ్మే ఆ పసికందును మృత్యుఒడిలోకి నెట్టింది. లోకం చూడని ఆకళ్లు విప్పకముందే.. కన్నప్రేమ కరువై, పత్తి చేనులో అనాథగా విసిరేయబడింది. చలికివణుకుతూ, పురుగు పుట్ర మధ్య ఆ పసిపాప చేసిన ఆర్తనాదం అటుగా వెళ్తున్న వారిని కలచి వేసింది. సామాజిక భయమో లేక ఆడపిల్ల అనే వివక్షో తెలియదు కానీ, ప్రాణం పోయాల్సిన చోటే ప్రాణం తీయాలనుకున్న అమానవీయ ఘటన కాగజ్‌నగర్ మండలంలో స్థానికులను కన్నీరు పెట్టించింది.



## మహిళల అభివృద్ధికి
# ఇందిరా మహిళా శక్తి ద్వారా కృషి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద





**చెన్నూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఒక్కొక్క కుట్టు మిషన్ 12 వేల రూపాయల విలువతో 360 మంది మైనారిటీ మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులకు తగు శిక్షణ ఇప్పించి తదనంతరం పని కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, ఇందిరా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర అనేక వ్యాపారాలలో భాగస్వామ్యం కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సి సి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అంగరాజుపల్లిలో 6 లక్షల రూపాయల వ్యయంతో సి సి రహదారుల నిర్మాణం, కుమ్మరికుంటలో 1 కోటి 87 లక్షల రూపాయలతో పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు, చెన్నూర్ మున్సిపల్ పరిదిలో 30 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద పనులు చేపట్టి, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 60 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం దిశగా 45 కోట్ల రూపాయల ప్రాజెక్టు మంజూరు చేసి భవిష్యత్తులో 15 సంవత్సరాల వరకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని, పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తూ అవసరమైన తర్ఫీదు అందిస్తుందని తెలిపారు. కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులకు మున్సిపల్ పరిధిలో తగు శిక్షణ అందించి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని గర్రె కాలనీ, మార్కెట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాలలో 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ట్యాంకుల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటిని కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకు ముందు మందమర్రి మండల కేంద్రంలోని విద్యానగర్, సి ఈ ఆర్ క్లబ్ సమీపంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్ర మంత్రి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. మానవత్వం, ప్రేమతో ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని, మందమర్రిలో 50 లక్షల రూపాయల వ్యయంతో షాది ఖానా, ఈద్గా కు ప్రహరీ గోడ ఏర్పాటు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, సింగరేణి సంస్థతో మాట్లాడి ఈద్గా వద్ద కమాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సీనియర్ ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ శాంతికి ప్రతీక అని, పవిత్ర పండుగ అందరి జీవితాలలో సంతోషం నింపాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల కోసం కదం తొక్కిన ఆదివాసీలు




**ఖానాపూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల కష్టాలను పట్టించుకోవడం లేదని, రహదారులు లేక ఆదివాసీలు ఇబ్బందులు పడుతున్నారు అని, రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సై అంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆదివాసీలతో మూడు రోజుల పాదయాత్ర చేపడుతున్నట్లు సీపీఐ (ఎం) పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు రవి కుమార్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని ఆదివాసుల మారుమూల గ్రామాలకు దొత్తి వాగుపై బ్రిడ్జి, పసుపు బిడ్జి, ఆదివాసీల గ్రామాలకు రహదారులు నిర్మించిలని శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజుల పాదయాత్రను ఆదివాసీలతో, సీపీఐ(ఎం) నాయకులు శనివారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు రవి కుమార్ మాట్లాడుతూ.. పెంబి మండలంలోని మారుమూల 16 గ్రామాలకు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఆదివాసీ గిరిజనులు పెంబి మండల కేంద్రానికి రావడానికి దోత్తి వాగు దాటి రావాలని, ఆ వాగుపై వంతెన లేక వర్షాకాలం రాలేకపోతున్నారు అని ఆయన పేర్కొన్నారు. వర్షకాలం వచ్చింది అంటే ఆదివాసీల కష్టాలు ఇంత అంతకాదు, ఆ గ్రామల ఆదివాసీలు మండల కేంద్రంకు రావాలంటే దోత్తి వాగు దాటడానికి ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని వెళ్తునట్లు ఆయన పేర్కొన్నారు.

**అటవీ శాఖ అనుమతులను వెంటనే మంజూరు చేయాలి..**

రహదారులు లేక మహిళకు ప్రసూతి కొరకు ఎడ్ల బండిపైన రావాలని, ప్రాణాలను ఆదేవుడుపై భారం పెట్టుకొని రావడం జరుగుతుందని, నిత్యావసర సరుకుల కొరకు దోత్తి వాగు దాటి రావాలని ఆయన అన్నారు. ఆదివాసీల గిరిజనుల బాధలు లేకుండా ఉండాలంటే దోత్తి వాగులపై, పసుపుల వాగుపై వంతెనలను తక్షణమే నిర్మించాలని, పెంబి పులగంపండ్రి నుండి సిరిచల్మా వరకు రహదారి నిర్మించాలి అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. అటవీ శాఖ అనుమతులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. మారుమూల గ్రామాలకు త్రీ-ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని, గిరిజన గ్రామాల్లో అంగన్వాడి ఆశా వర్కర్ పోస్టులను భర్తీ చేయాలని, పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి, అన్ని గ్రామాలలో మంచినీళ్ల సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఆదివాసుల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి దిశగా మూడు రోజుల పాదయాత్రలో భగత్ సింగ్ వర్ధంతి రోజు కలెక్టర్ కార్యాలయంలో ఆదివాసీల సమస్యలను వెళ్ళివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి పాదయాత్రలో రాష్ట్ర ఆదివాసీ మహిళ నిర్మల, సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, ఆదివాసీ నాయకులు, తదితరులు పలుగున్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవు



**లోకేశ్వరం, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మన్మద్ ఎక్స్ రోడ్ వద్ద శనివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు గురికాకుండా చూసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. వాహనదారులు తప్పనిసరి వాహన ధృవపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని తనిఖీలు చేసేటప్పుడు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మత సామరస్యానికి
# ప్రతీక పండుగలు
## ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని నూర్‌నగర్ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రంజాన్ పండుగ క్రమశిక్షణ సహనం, దాతృత్వం, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో. సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఈద్గా వద్దకు వచ్చిన ముస్లిం సోదరులను ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్.. వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, సీనియర్ నాయకురాలు మార్సుకోల సరస్వతి, అలీ బిన్ హైమద్, అన్సార్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి బడ్జెట్‌లో మొండిచేయి

**బెల్లంపల్లి, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండిచేయి చూపిందని అఖిల భారత ప్రజా తంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, విద్యారంగం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తూర్పారబట్టారు. మొత్తం రూ. 3,24,234 కోట్ల భారీ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ. 26,674 కోట్లు మాత్రమే కేటాయించడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 8.22 శాతం మాత్రమేనని గుర్తు చేశారు. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 7.6 శాతం కేటాయించగా, ఈసారి కేవలం 0.6 శాతం మాత్రమే పెంచడం విద్యార్థి లోకాన్ని వంచించడమేనని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పిందని రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం స్వయంగా ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ కూడా 18 శాతం నిధులు కేటాయించాలని నివేదిక ఇచ్చినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులలో 80 శాతానికి పైగా కేవలం ఉద్యోగుల జీతాలకే సరిపోతాయని, మరి అలాంటప్పుడు ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ పాఠశాలల నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటం వల్ల సర్టిఫికేట్లు తీసుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల నుండి యూనివర్సిటీల వరకు కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు సతమతమవుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో నామమాత్రపు కేటాయింపులు చేయడం విద్యావ్యవస్థను సమూలంగా నాశనం చేయడమేనన్నారు. అభివృద్ధి అనేది కేవలం ముఖ్యమంత్రి మాటల్లోనే తప్ప ఆచరణలో లేదని, విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేస్తోందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.





## అన్నం పరబ్రహ్మ స్వరూపం
# అన్నాన్ని వృథా చేయకండి

**లోకేశ్వరం, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలం వట్టోలి గ్రామంలో అంజన్న భిక్ష కార్యక్రమంలో మిగిలిపోయిన పులిహోర పప్పును సేకరించి లోకేశ్వరం మండలం మోహాల గ్రామ పరిధిలో ఇటుక బట్టీలలోని కార్మికులకు ధర్మోరలోని నిరుపేద కార్మికులకు మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆంజనేయులు అన్నదానంచేయడం జరిగింది.


# రోడ్డు ప్రమాదాలపై అవగాహన

**జన్నారం, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జన్నారం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు కార్యక్రమంలో జన్నారం పోలీసులు జనగామ లింగన్న దేవన్న. నాయకులు ముత్యం రాజన్న మామిడిపల్లి ఇందయ్య సిటిమల్ల భరత్ కుమార్ కృష్ణారావు రమణ తదితరులు పాల్గొన్నారు.



# వివిధ అభివృద్ధి పనులకు 70 కోట్లు

**ముథోల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
ముధోల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు 70 కోట్ల నిధులు మంజూరైనట్టు ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, పాఠశాల ప్రహరీ గోడలు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు నిధుల మంజూరి ప్రోసిడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టర్ రవి నాయకులు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.




## ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు
# చేయడం అభినందనీయం

**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ ముదిరాజ్ సంఘ భవనంలో శనివారం న్యూ లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఎండాకాలంలో ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లను కౌన్సిలర్ శ్రీరామోజి నరేష్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**జన్నారం, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం లోని వివిధ గ్రామాల నుండి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన గౌడ కులస్తులకు, అదేవిధంగా గత పది రోజుల క్రితం జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన గాజుల లింగన్న గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అమరగొండ సతీష్ గౌడ్ కు శనివారం జన్నారం మండల కేంద్రంలోని మార్కెట్ హాల్లో పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చింతలపల్లె సర్పంచ్ గా గెలుపొందిన పంజాల సురేష్ గౌడ్, కవ్వాల్ వార్డు సభ్యునిగా గెలుపొందిన పోడేటి మల్లేష్ గౌడ్, బాదం పెల్లి నుండి వార్డు సభ్యుని గా గెలుపొందిన నాయిని రమేష్ గౌడ్, చింతలపల్లి నుండి వార్డు సభ్యునిగా గెలుపొందిన బుర్ర గడ్డ జగన్ గౌడ్, కలమడుగు నుండి వార్డు సభ్యునిగా గెలుపొందిన నాయిని భూమా గౌడ్ అదేవిధంగా గత పది రోజుల క్రితం జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన గాజుల లింగన్న గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అమర గొండ సతీష్ గౌడ్ ల ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్, జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు వోల్లాల నర్సాగౌడ్, గౌడ సంఘం నాయకులు పోడేటి నరేష్ గౌడ్, రాస మల్ల ప్రశాంత్ గౌడ్, గర్రెపల్లి శంకర్ గౌడ్, ఏనుగంటి సతీష్ గౌడ్, అంజా గౌడ్, గొల్లపల్లి చంద్రమౌళి గౌడ్, వోల్లాల వెంకటేశ్వర్ గౌడ్, గొల్లపల్లి రమేష్ గౌడ్ వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 6వ రోజు భీమ్ జ్ఞాన దీక్షలు

**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ బుద్ధ విహార్ లో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 6వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ జ్ఞాన దీక్షలు చేపట్టారు. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, అంబేద్కర్ పూజలు చేశారు. కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, చించోలి బి గ్రామ అధ్యక్షుడు మట్ట గంగాధర్, మట్ట శృతిలయ, జగదీష్, జాడే సంజీవ్, భగత్ నారాయణలు తదితరులు పాల్గొన్నారు. స్వీట్లు, పండ్లు, పులిహోర, పాయసం పంపిణీ చేశారు.

# పల్లెల అభివృద్ధి ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం



**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
దాహేగాం మండలం చంద్రపల్లి గ్రామ సర్పంచ్ కొండపల్లి కస్తూరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆమెతో పాటు వార్డు సభ్యులు, పలువురికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంతోనే పల్లెలు నిజమైన అభివృద్ధి దిశగా సాగుతాయన్నారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నా, గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ కొండపల్లి కస్తూరి మాట్లాడుతూ... గ్రామ ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ వేదికగా పనిచేస్తామని చెప్పారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో
# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం 2026 -27 వార్షిక బడ్జెట్లో విద్యా రంగానికి అరకురని నిధులు ప్రకటించడంపై ఏబీవీపీ నాయకులు మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యకు ప్రార్థన ఇస్తామని ప్రకటించిన ప్రకటించిన ఆర్థిక బడ్జెట్లో కేవలం ఎన్ని శాతం నిధులు మాత్రమే విద్యా రంగానికి కేటాయించారు. యూనివర్సిటీలకు నిధులు కేటాయింపు లేదని విద్యారంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న బడ్జెట్లో నిధుల కేటాయింపులో అన్యాయం జరిగిందని హిందూ కన్వీనర్ శశిధర్ అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో సాయికుమార్ మణికంఠ రమేష్ రాజు జగదీశ్వర్ విగ్నేష్ రాము తదితరులు ఉన్నారు.



# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో మహేందర్ రెడ్డి ఇంటికి ప్రమాదవశాత్తు నిప్పు అంటి కాలిపోయింది. ఇంట్లో ఉన్న ఫర్నిచర్ ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిమయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు, అప్పాల గణేష్ చక్రవర్తి సందర్శించి జరిగిన నష్టం పట్ల విచారం వ్యక్తం చేశారు వీరి వెంట స్థానిక కౌన్సిలర్లు కత్తి నరేందర్, ఒజ్జా రాజు, పెండం శ్రీనివాస్, గుంజాల చైతన్య, మాజీ కౌన్సిలర్లు తారక రఘు, తోట నర్సయ్య మరియు అడప శ్రీకాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికులకు తీరని అన్యాయం



**జన్నారం, మార్చి 21 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి నిధులను కేటాయించకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని ఈ బడ్జెట్ ను తీవ్రంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర, జిల్లాల, మండలాల, దేశ శాఖా కార్యవర్గలు తీవ్రంగా ఖండిస్తున్నాయని వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య జన్నారం మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రభుత్వం తన మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం నిధితోపాటు గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పుడు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. గల్ఫ్ దేశాల్లో కష్టపడి సంపాదిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న వేలాది మంది కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేక గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేసి, అవసరమైన నిధులను కేటాయించాలి. కానీ, తాజా బడ్జెట్‌లో దీనికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరం అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏప్రిల్ 16 2024 న హైదరాబాదులో గల్ఫ్ సంఘాల నేతలను సమావేశపరిచి త్వరలో మీకు పాలసీ తో కూడిన గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గల్ఫ్ దేశాల్లో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినందుకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి స్వాగతం పలికిందని అన్నారు. అయితే, ఇంకా చాలా కుటుంబాలకు ఇవ్వవలసి ఉన్నది ఈ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోతే, గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడే అన్ని సంఘాలను కలుపుకుని మేము పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పునఃపరిశీలించి, గల్ఫ్ మృతుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వం వెంటనే ఈ విషయాన్ని పునఃపరిశీలించి, గల్ఫ్ కార్మికుల హక్కులను పరిరక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి, గల్ఫ్ జీూజ తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం ప్రకటిస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుమల్ల ఎల్లయ్య (రెడ్డి), ఉపాధ్యక్షులు కొండుకూరి ప్రశాంత్, జన్నారం టౌన్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజేష్, టౌన్ క్యాషియర్ మరి పెల్లి అంజయ్య. పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

**ముథోల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భామిని తండాలో జాదవ్ ప్రియాంక బాయి గులాబ్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ప్రారంభించారు. రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 2800 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, అదనంగా మరో 4 వేల ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర

**ఖానాపూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా మారుమూల మండలం పెంబిలోని ఆదివాసి గిరిజనగూడాలో ఆదివాసులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ శనివారం పాదయాత్ర నిర్వహించింది. మండలంలోని ఆదివాసి గూడెంలో ఉంటున్న వారికి తాగునీరు విద్య వైద్యం రవాణా సదుపాయం కల్పించాలని వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలని అటవీశాఖ అధికారులు ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈ పాదయాత్ర నిర్వహించారు. పెండి మండలంలోని యాపాలగూడ నుండి ఈ పాదయాత్ర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సురేష్ గౌతమ్ కృష్ణ నూతన కుమార్ తిరుపతి ధర్మన్న శంభో తదితరులు పాల్గొన్నారు.



# రైతులు తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)** జిల్లాలో సోయాబీన్ కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లింపులు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పంటల సాగు లేదా ఇతర సమస్యలపై వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులులను సంప్రదించి తగిన సలహాలు పొందాలని సూచించారు. మానసిక ఒత్తిడితో బాధపడుతున్న రైతులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న టెలీ-మానస్ హెల్ప్‌లైన్ 14416 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ నంబర్‌కు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల ద్వారా ఉచిత సలహాలు పొందవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఈ సేవలపై అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఆదిలాబాద్ గ్రామీణ మండలం అర్లి (బి) గ్రామానికి చెందిన రైతు తుడుం గణపతి ఆత్మహత్య ఘటనపై స్పందించిన కలెక్టర్, గత నవంబర్ 18, 2025న గణపతి తీసుకువచ్చిన సోయాబీన్‌లో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ఆరబెట్టి మళ్లీ తీసుకురావాలని అధికారులు సూచించినట్లు తెలిపారు. అనంతరం పట్టి నంబర్ 25ఖ133ు2324 ద్వారా 40 క్వింటాళ్ల సోయాబీన్‌ను రూ. 2,13,120లకు కొనుగోలు చేసినట్లు వివరించారు. అదేవిధంగా, కుటుంబ సభ్యుల పేర్లపై 27 క్వింటాళ్లు (రూ. 1,43,856), 14 క్వింటాళ్లు (రూ. 74,592) కొనుగోలు చేసి, మొత్తం 81 క్వింటాళ్ల సోయాబీన్‌కు సంబంధించిన మొత్తం చెల్లింపులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు ప్రారంభించామని తెలిపారు. త్రీ-మెన్ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా నిబంధనల ప్రకారం పరిహారం అందేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# రంజాన్ వేడుకలకు హాజరైన కలెక్టర్



**ఆదిలాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ కలీంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న అధికారి నివాసానికి వెళ్లిన కలెక్టర్, ఆయన కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలీం కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికారు. రంజాన్ పర్వదిన ప్రత్యేకతలను వివరించగా, కలెక్టర్ ఆసక్తిగా తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం సోదరుల పవిత్ర పండుగ ప్రాముఖ్యత, జిల్లాలో కొనసాగుతున్న సామరస్య వాతావరణంపై పరస్పరం చర్చించారు. పండుగ వేళ కలెక్టర్ స్వయంగా నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలపడం పట్ల అబ్దుల్ కలీం కృతజ్ఞతలు తెలిపారు.

## టీజీ ఆర్టీసీ ఆధ్వర్యంలో కాశీ అయోధ్యకు బస్సు సర్వీసు

**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)** టీజీ ఆర్టీసీ నిర్మల్ డిపో ద్వారా వచ్చే నెల 5న కాశీ, అయోధ్యకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. నిర్మల్ బస్టాండ్ నుంచి 12 బస్సు ప్రారంభమవుతుందన్నారు. ఏడు రోజుల సర్వీస్ యాత్రల భాగంగా మధ్యప్రదేశ్ లోని మహైర్ శారదా దేవి శక్తి పీఠం, ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం, శక్తి పీఠం, కాశీ, కాశీ లోని కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగం, కాశీలో విశాలాక్షి శక్తి పీఠం, అన్నపూర్ణ, కాలభైరవ, 84 ఘాట్లు, ధనవంతర బావి మెదలగునవి, అయోధ్య బాల రాముడు, సరయునది, శ్రీరామ్ పట్టాభిషేకం, తర్వాత లక్నో దగ్గర గల నైమి శరణ్య దేవతలు యజ్ఞం చేసిన స్థలం, శ్రీ విష్ణు దేవాలయం, గౌమతి నది, చక్రతీర్థమ్,ఉజ్జాయిని, జ్యోతిర్లింగం,ఉజ్జాయిని శక్తి పీఠం, ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగం. మొత్తం 4 శక్తి పీఠాలు, 3 జ్యోతిర్లింగాలు దర్శించుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 రోజులు యాత్ర ఉంటుందని ఒకరికి రూ.8000/- బస్ ఛార్జి ఉంటుందని ఈ సువర్ణ అవకాశాన్ని భక్తులు సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం ఆర్టీసీ బస్సులోనే క్షేమకరమైన సంతోషకరమైన యాత్రలు చేయాలని డిపోమేనేజర్ తెలిపారు. భక్తులు రిజర్వేషన్ చేసుకోవాలని ఇతర వివరాలకు ఆర్టీసీని సంప్రదించాలన్నారు



## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం, మార్చి 21 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కడెం మండల కేంద్రంలో శనివారం ముస్లింల రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. కడెంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల నాయకులు కలీం ఇంటికి వెళ్లి, పండుగ శుభాకాంక్షలు తెలిపి, వారిచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలీం తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే వెంట ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పి భూషణ్, నిర్మల్ డిసిసి ప్రధాన కార్యదర్శి పి సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎం మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు టి మల్లేష్, షేక్ రఫీక్, వాజిద్ ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ రిఫైనరీ ఫ్యాక్టరీ నర్మెట ప్రారంభోత్సవ వేడుకలు

**జన్నారం, మార్చి 21 (ప్రభాత సమాచారం)** ఆదివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు జన్నారం మండలంలోని పొనకల్, తిమ్మాపూర్ మరియు చింతగూడ రైతు వేదికలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరుగు ఆయిల్ ఫామ్ రిఫైనరీ ఫ్యాక్టరీ నర్మెట ప్రారంభోత్సవ వేడుకలకు సంబంధించిన కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేయడమైనది కావున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు అయ్యి ఇట్టి కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

**శ్రీరాంపూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)** శ్రీరాంపూర్ ఏరియాలో వీధి కుక్కలు దాడి చేయడంతో హర్షవర్ధన్ అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. నాలుగో డివిజన్లోని లక్ష్మీ నగర్ కు చెందిన ఎన్నం సతీష్ కుమారుడైన హర్షవర్ధన్ ఇంటిముందు ఆడుకుంటుండగా, కుక్కలు ఒక్కసారిగా అతనిపై దాడి చేశాయి. స్థానికులు వెంటనే స్పందించి కుక్కలను తరిమికొట్టి, గాయపడిన బాలుడిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. బాలుడు ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు.



## విద్యుత్ సేవల మెరుగుదలకు 'ఎల్సీ'యాప్

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

కుమురం భీం ఆసిఫాబాద్ సర్కిల్‌లో విద్యుత్ సేవల మెరుగుదలకు 'ఎల్సీ (లైన్ క్లియర్)' యాప్‌ను ప్రవేశపెట్టినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. ఈ యాప్ ద్వారా విద్యుత్ సిబ్బందికి భద్రత పెరిగి ప్రమాదాలు తగ్గుతున్నాయని, లైన్ క్లియర్ అనుమతులు పూర్తిగా డిజిటల్ విధానంలో జారీ అవుతూ, పని చేసే ఫీడర్ వివరాలు స్పష్టంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. తప్పుడు సమాచారం, ఆలస్యాలు తగ్గి అధికారుల మధ్య రియల్‌టైమ్ సమన్వయం సాధ్యమవుతోందని, యాప్ వినియోగంతో పారదర్శకత పెరిగి, సిబ్బంది సురక్షితంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. ఈ యాప్ విద్యుత్ భద్రతకు కీలకంగా మారింది.

## సీసీ రోడ్డు పనుల ప్రారంభం

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**


మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో లంజని వీర గ్రామంలో రూ. 3 లక్షల వ్యయంతో ప్రధాన వీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కొమురం పవన్ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురునులే నారాయణ, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.



## అభివృద్ధి పనుల ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే

**కుభీర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పార్డి(బి)గ్రామములో సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మించేందుకు 28లక్షల కు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను శనివారం బైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ మిల్లులో ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఫార్డి (బి) గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ మడి ప్రవీణ్ కు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గం లో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి కి తన వంతుగా క్యూస్ చేస్తాను సూచించారు. గ్రామాల్లో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే సూచించారు. గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచ్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ లేని లోటు పూడ్చలేనిది

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా గోవింద్ నాయక్ మృతి నియోజకవర్గానికి తీరనిలోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ మృతి చెందడంతో శనివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గోవింద్ నాయక్ స్వహ గృహం అయిన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలోని నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవింద్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. గోవింద్ నాయక్ మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉండి ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలతో అనుబంధం విడదీయలేనిదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన భౌతికంగా నేడు మన మధ్య లేకున్నా ఆయన చేసిన మంచి పనులతో చిరకాలం ఈ ప్రాంత ప్రజల మనసుల్లో నిలిచిపోయారు అని కొనియాడారు. గోవింద్ నాయక్‌తో ఉన్న అనుబంధాన్ని వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే పంచుకున్నారు. గోవింద్ నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో సాగాలన్న గోవింద నాయక్ ఆకాంక్షను నెరవేర్చకు తాను కృషి చేస్తానని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా హరినాయక్, మార్కెట్ కమిటీ, చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో రంజాన్ పండుగ



**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో శనివారం రంజాన్ పండుగను మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో ఉదయం 9 గంటలకు వేలాదిమంది మైనార్టీ సోదరులు తరలివచ్చి పవిత్ర ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం అలింగమనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇంట్లో విందులు ఏర్పాటు చేసి మిత్రులను ఆహ్వానించారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణ పోలీసులు బందోబస్తు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# భైంసాలో ఘనంగా రంజాన్ వేడుకలు



**ముథోల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

భైంసా పట్టణంలో శనివారం రంజాన్ పండుగను మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని బైంసా గడ్డన్న శుద్ధ వాగు ప్రాజెక్టు వద్ద ప్రార్థన లు చేశారు. ఉదయం 9 గంటలకు పవిత్ర నమాజులు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని జిల్లా సాయికుమార్ ఎస్సైలు ప్రవీణ్ సాయికుమార్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మైనార్టీ నాయకులకు జిల్లా ఎస్పీ జానకి మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి స్థానిక రాజకీయ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పి జానకి షర్మిల చిన్నపిల్లలకు శుభాకాంక్షలు తెలిపి చాక్లెట్లను పంచిపెట్టారు

**మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**

నిర్మల్ పట్టణంలో శనివారం నిర్వహించిన రంజాన్ పండుగ నేపథ్యంలో మైనార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నేతలు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థన మందిరాల వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సిఆర్ రావు మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఉన్నారు.



## రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

### శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షురాలు సుగుణ, నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం నాయక్

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఆసిఫాబాద్ పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగతో కలసి పాల్గొన్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ ఆత్మశుద్ధితో, నియమనిష్ఠలతో ఈ పవిత్ర పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. రంజాన్ పండుగ ఓపిక, నియమాలు, పరస్పర ప్రేమను పెంపొందించే పండుగగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, శాంతియుత వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. ఈద్గా వద్దకు విచ్చేసిన ముస్లిం సోదరులను ఆమె ఆత్మీయంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, కౌన్సిలర్ జాడి వినోద్, సర్పంచ్ టెకం గంగారాం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బీమ్ రావ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాదెవేణి మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతి, సీనియర్ నాయకులు కామ్రే అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, మోర్లే విశ్వనాథ్, వినోద్, రాము తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్యాస్ కొరత లేదు : ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు తగినంత గ్యాస్ నిల్వలో ఉండటంతో సరఫరా వ్యవస్థ సజావుగా కొన సాగుతోందని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కొరతపై వ్యాపిస్తున్న పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనవసర భయాందోళనలకు లోనై పానిక్ బుకింగ్‌లు చేయడం వల్ల ఇతర వినియోగదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. బుకింగ్ చేసిన వినియోగదారులకు నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ ద్వారా సిలిండర్లు అందజేయబడుతున్నాయని తెలిపారు. గ్యాస్ సిలిండర్ కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, అవసరమైనప్పుడు మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే, ప్రభుత్వం రాయితీపై గృహ అవసరాలకు అందిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా నేరమని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ గ్యాస్ వినియోగాన్ని అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ సరఫరా, డెలివరీలో ఆలస్యం లేదా ఇతర సమస్యలు ఎదురైతే ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1939 అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే స్పందించాలని, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే పాల్వాయి హరిష్ బాబు అన్నారు. శనివారం పెంచికాల్‌పేట్ మండలంలోని కొండపల్లి గ్రామంలో హత్యకు గురైన ఆత్రం సమ్మక్క కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజన యువతిని గర్భవతిని చేసి.. సత్య చేసిన నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేదని చెప్పారు. ఇప్పటికే పోలీసులు ఒకరిని అరెస్టు చేశారని.. హత్యలో పాల్గొన్న మిగతా వారిని సైతం పట్టుకొని కఠినంగా శిక్షించేలా చూస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**చెన్నూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

చెన్నూర్ మండలం పొక్కురు సమీపంలోని గోదావరి నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. సుబ్బారావు పల్లి వాగు నుంచి ఇసుక తవ్వకాలు చేపట్టి, ఫామ్ హౌస్‌లో అక్రమంగా నిల్వ చేసి తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సీఐ బన్సీలాల్ తెలిపిన వివరాల ప్రకారం, పోలీసులు రాగానే ట్రాక్టర్ డ్రైవర్లు పరారయ్యారు. పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## శ్రీరామనవమి వేడుకల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి కాలనీలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో జరగనున్న శ్రీరామనవమి వేడుకల ఆహ్వాన పత్రికను మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి శనివారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సభ్యుల ప్రకారం, ఈనెల 27న శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, సీతారాముల కళ్యాణం, అన్నదానం నిర్వహించబడతాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.



## నేడు శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ముథోల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

తానూర్ మండల కేంద్రంలోని డాంగేపల్లి గోదాం వద్ద ఆదివారం 12 గంటలకు శనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు పి. లక్ష్మణ్ రెడ్డి కోరారు.

## అగ్ని ప్రమాదాలతో అడవులు, ప్లాంటేషన్‌లకు నష్టం

**జైపూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**



అగ్ని ప్రమాదాలు జరగడం వల్ల అడవులు, ప్లాంటేషన్‌లకు నష్టం వాటిల్లుతుందని తెలంగాణ అటవీ అభి వృద్ధి సంస్థ, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ముదిగుంట నీలగిరి ప్లాంటేషన్‌లో అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మానవుల నిర్లక్ష్యం వల్లనే కొన్ని చోట్ల అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. దీంతో చెట్లు కాలిపోవడమే కాకుండా ఎన్నో జీవరాశులు చని పోతున్నాయన్నారు. అడవుల్లో బీడీలు, సిగరెట్లు తాగి నిర్లక్ష్యంగా పడే యవద్దని, ఎవరు కూడా నిప్పు పెట్టవద్దని సూచించారు. అడవులు మా నవాళి మనుగడకు పర్యావరణకు పరిరక్షణకు ఎన్నో రకాలుగా తోడ్పడతాయన్నారు. ప్రజలందరు అటవీ శాఖకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేష్, శంకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం

### విజిలెన్స్ దాడులు

### సిలిండర్లు స్వాధీనం ఒకరిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో గృహ అవసరాల కోసం ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో సివిల్ సప్లై, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. తనిఖీల సందర్భంగా గృహ వినియోగానికి మాత్రమే అనుమతించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాణిజ్య కార్యకలాపాల్లో వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. టీచర్స్ కాలనీ రోడ్ నంబర్ 16లోని ఓ ప్రాంగణంలో రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు బాదం మిల్క్, ఐస్‌క్రీమ్, వివిధ రకాల స్వీట్ల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడింది. ఈ కేంద్రంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల స్థానంలో తక్కువ ధరకు లభించే గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పక్కా సమాచారంతో నిర్వహించిన ఈ దాడుల్లో అక్కడ పెద్ద సంఖ్యలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగంలో ఉన్నట్లు తేలడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న ఓ వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకున్నారు. శనివారం ఉదయం నిర్వహించిన తనిఖీలలో అతను గృహ సిలిండర్లను తన వ్యాపార కార్యకలాపాల్లో వినియోగిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో, అతనిపై 6ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాయితీపై అందించే గృహ గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వ్యాపార సంస్థల్లో వినియోగించడం చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. వినియోగదారులు నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ భూస మహేష్, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని రిటైర్డ్ సింగరేణి కార్మికుడు ఆత్మహత్య

**తాండూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన 80 ఏళ్ల రిటైర్డ్ సింగరేణి కార్మికుడు జాడి ముండయ్య ఇంట్లోని బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. రెండేళ్ల క్రితం పక్షవాతం రావడంతో సొంత పనులు చేసుకోలేక మనస్థాపానికిగురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తాండూర్ పోలీసులు తెలిపారు.



## ప్రేమానురాగాలకు ప్రతీక రంజాన్



**మంచిర్యాల, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

ప్రేమానురాగాలకు ప్రతీక రంజాన్ పండగ అని ఎమ్మె ల్యే ప్రేంసాగర్‌రావు పేర్కొన్నారు. శనివారం రంజాన్ పండగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పురాణ మసీదు ఆవరణలో మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యే క ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మసీ దుల వద్దకు వెళ్లి ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అనంతరం మత పెద్దలు సయ్యద్ హబీబ్, ఇబ్రహీం ఖాద్రిలు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భం గా జిల్లా ప్రజలందరు సంతోషంగా, ఐక్యతతో ఉండాలని, మతసామరస్యానికి ప్రతీకగా అందరు ఉండాలన్నారు. పేదలకు సహాయం చేస్తూ వారి పట్ల ప్రేమతో ఉండాలన్నారు. మసీదుల కమిటీ నాయకులు పాల్గొన్నారు. ముస్లింలకు అత్యంత పవిత్ర మైన పండగ రంజాన్‌ను పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థన లు చేశారు. ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తె లుపుకున్నారు. సింగరేణి పాఠశాల సమీపంలోని ఈ ద్గా వద్ద, రైల్వేస్టేషన్ వద్ద గల ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి ప్రార్థనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండగ రంజాన్ అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. మందమర్రి సీఐ రమే ష్, ఎస్ఐ నరేష్‌ల ఆధ్వర్యంలో పోలీ సులు బందోబస్తు నిర్వహించారు.



# బిచ్చగాడు కాంబో రిపీట్



విజయ్ ఆంటోని, దర్శకుడు శశి కాంబోలో వచ్చిన 'బిచ్చగాడు' చిత్రం ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఈ కాంబో కలిసి వచ్చింది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో 'వంద దేవుళ్లు' అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ చిత్రంలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. తాజాగా డైనమిక్ స్టార్ విష్ణు మంచు ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ఎంతో ఇంటెన్స్‌గా కనిపిస్తోంది. చెరుకు తోటలో విజయ్ ఆంటోనీ కత్తి పట్టుకున్న తీరు, వెనకాలే స్వాసిక మాస్ లుక్ అదిరిపోయింది.విజయ్ ఆంటోని ఇందులో రా అండ్ రస్టిక్ పాత్రని పోషిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేస్తూ చిత్రయూనిట్‌కు విష్ణు మంచు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఇక ఈ మూవీకి ఎస్. బి. దర్శన్ కిర్లోష్ కెమెరామెన్‌గా, బాలాజీ శ్రీరామ్ సంగీత దర్శకుడిగా పని చేస్తున్నారు. హరిష్ యువరాజ్ ఎడిటర్‌గా, భాష్య శ్రీ డైలాగ్ రైటర్‌గా వర్క్ చేస్తున్నారు. మున్ముందు మరిన్ని అప్డేట్‌లతో ఆడియెన్స్‌ను టీం అలరించనుంది.

# ఓటీటీలోకి తొలి అడుగు



'హనుమాన్', 'మిరాయ్' విజయాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు యువ హీరో తేజ సజ్జా. ఇప్పుడాయన ఓటీటీ వేదికపైకి తొలి అడుగు వేయనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన రియాలిటీ షో 'ది ట్రైటర్స్' తెలుగు వెర్షన్‌కు హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రకటించింది. "ప్రత్యేక కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ షో ప్రపంచవ్యాప్తంగా పెద్ద హిట్టయింది. తెలుగు వెర్షన్ కూడా అంతే థ్రిల్, టెన్షన్‌తో అలరించనుంది" అని తెలిపింది. తేజ ప్రస్తుతం తెలుగులో 'జాంబిరెడ్డి 2', 'మిరాయ్ 2' చిత్రాల్ని పట్టాలెక్కించే పనిలో ఉన్నారు.

# సినిమాలు మానేద్దామనుకున్నా

హిట్టు పడితే యాక్టర్స్‌ను నెత్తిన పెట్టుకునే జనాలు ఫ్లాప్ రాగానే వారిని దారుణంగా విమర్శిస్తుంటారు. ముఖ్యంగా హీరోహీరోయిన్లపై ఈ ట్రోలింగ్ తీవ్రస్థాయిలో ఉంటుంది. కథానాయికలనైతే రెండు మూడు ఫ్లాపులు రాగానే ఐరన్ లెగ్ అని ముద్రవేస్తారు. తనకు మరో మూవీ ఛాన్స్ వచ్చిందనగానే అయితే అది ఫ్లాప్ అవడం ఖాయం అని దారుణంగా మాట్లాడుతుంటారు.ఇలాంటి ట్రోలింగ్‌ను కొన్నేళ్లుగా చవిచూస్తోంది శ్రీలీల. మాస్ జాతర, రాబిన్ హుడ్, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, ఆదికేశవ, స్కంద.. ఇలా తను చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. తమిళంలో చేసిన పరాశక్తి కూడా తనను ఈ లాభాలు తెచ్చిపెట్టలేదు. ఇప్పుడు వచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ కూడా తనను ఈ ఫ్లాప్ ట్యాగ్ నుంచి గట్టెక్కించలేకపోయింది.అయితే ఈ ట్రోలింగ్ భరించలేక ఎప్పుడో సినిమాలు మానేయాలనుకుందట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శ్రీలీల మాట్లాడుతూ.. కెరీర్ ప్రారంభంలోనే ఈ ట్రోల్స్‌కు విపరీతంగా భయపడ్డాను, బాధపడ్డాను, ఏడ్చేశాను. అమ్మా.. ఇదంతా నావల్ల అవుతుందా? కాలేజీకి తిరిగెళ్లిపోనా? అని అడిగాను. ఎందుకంటే నేను చాలా సెన్సిటివ్. కానీ, ఇప్పుడు వాటిని ఎదుర్కొనేంత ధైర్యం వచ్చింది అని పేర్కొంది.

# సంక్రాంతి రేసులో నితిన్



కథానాయకుడు నితిన్ సినిమాల విషయంలో వేగం పెంచుతున్నారు. ప్రస్తుతం వీఐ ఆనంద్ దర్శకత్వంలో ఓ సైన్స్ ఫిక్షన్ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడిది ఇంకా పూర్తి కాకుండానే మరో రెండు ప్రాజెక్ట్‌ల్ని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. 'ఆయ్' సినిమాతో తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు అంజి. ఇప్పుడాయన చెప్పిన ఓ కథకు నితిన్ పచ్చజెండా ఊపినట్లు సమాచారం. అంతేకాదు దీన్ని ఆయన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ఠ్ మూవీస్‌లోనే నిర్మించనున్నట్లు తెలిసింది. ఇది సంక్రాంతి విడుదలే లక్ష్యంగా.. జులై నుంచి చిత్రీకరణ ప్రారంభించుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అయితే ఈలోగానే నితిన్ ఓ కొత్త దర్శకుడితో మరో చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ దీన్ని నిర్మించనుందని.. వచ్చే నెలలోనే ఇది లాంఛనంగా మొదలు కానుందని టాక్. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్



**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

నెలవకం దర్శనమివ్వడంతో జిల్లా వ్యాప్తంగా శనివారం రంజాన్ సందర్భంగా ముస్లింలు మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ రోజు ముగించడం ఆనవాయితీ. రంజాన్ సందర్భంగా ముస్లిలు ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, డీసీసీ అధ్యక్షురాలు సుగుణ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకన్న, సలాం, అబ్దుల్లా, కార్తీక్, నాయకులు రహెమాన్, సరస్వతీ, రవీందర్, నిసార్, వెంకన్న, మల్లేష్, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో సీఐ బాలాజీ వరప్రసాద్, ఎస్సై, కానిస్టేబుళ్లు బందో బస్తు ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలో ఈద్గా వద్ద మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బెజ్జూరు మండల కేంద్రంతో పాటు ఎల్కపల్లి, కుకుడ, మర్తిడి తదితర గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు బాబాసాగర్, గూడెం, రన్‌వెల్లి, తదితర గ్రామాల్లో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. రెబ్బెన మండలం కేంద్రంతో పాటు గోలేటి టౌన్ షిప్‌లో ముస్లిలు రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేశారు. దహెగాం మండల కేంద్రంతో పాటు బీబ్రా, గొర్రెగుట్ట గ్రామాల్లో ముస్లింలు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వాంకిడి మండలంలో రంజాన్‌ను ముస్లింలు ఘనంగా జరుపకున్నారు. బంబార ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కెరమెరి మండల కేంద్రంతో పాటు ఝురి, ధనోర, సుర్దాపూర్ గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగ నిర్వహించారు. సుల్తాన్‌గూడలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెంచికలపేట మండలంలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎస్సై అనీల్‌కుమార్, తదితరులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సిర్పూర్(టి) మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జైనూర్ మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే పెద్ద సంఖ్యలో ముస్లింలు స్థానిక ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా వద్ద స్థానిక సర్పంచ్ కొడప ప్రకాష్ ప్రార్థన కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మార్కెట్ కమిటీ చెర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్, మాజీ సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్, సర్పంచ్ కొడప ప్రకాష్, ఉప సర్పంచ్ డోంగ్రే ప్రకాష్, సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీరావ్, ఎగ్జిక్యూటీవ్ మెంబరు పెందుర్ ప్రకాష్, పవన్‌కుమార్ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**

**జైనూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మండల కేంద్రాల్లో పర్యటిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన అనంతరం జరుపుకునే ఈ పవిత్ర పండుగ సందర్భంగా ఆసిఫాబాద్, జైనూర్, కేరెమెరి, పోచంలోద్ది, జంగామ్ గ్రామాలను సందర్శించిన సుగుణక్క, స్థానిక ముస్లిం నాయకులు మరియు ప్రజలను కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి విందులో పాల్గొన్న ఆమె, రంజాన్ పండుగ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్యంతో జీవించాలని ఆకాంక్షిస్తూ, రంజాన్ పండుగ సంతోషాలను అందరికీ తీసుకురావాలని కోరుకున్నారు.జైనూర్ పాల్గొన్న వారు.. షైక్ ముఖిద్, షైక్ రషీద్,చిల్లె లక్ష్మన్,జామిల్, రహీమ్, అబ్దుల్,సుదర్శన్, వసీంమ్,ప్రకాష్,డౌవలాత్, సర్పంచ్ రాజేందర్, బాధి పటేల్, ధర్మ,మహేష్,జంగామ్ సర్పంచ్ పెందోర్ అనుసయా అర్జున్, ఉపసర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ సంజీవ్,సాబీర్, అల్తాఫ్ అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు....**

మండల గ్రామ పరిధిలోని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు జైనూర్ పోచంలోది జంగాం ఇలియాస్ నగర్ పట్నాపూర్ గూడ మామడ గౌరి పొలాస ప్రజలు ఈద్గాల ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులకు హిందూవులకు ప్రజాప్రతినిధులు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. భక్తికి త్యాగానికి సహనానికి ప్రతీక రంజాన్ పండుగ దైవ ప్రవక్త మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకుంటారు. అనంతరం నిరుపేదలకు దానధర్మాలు చేయడం రంజాన్ పండుగ విశిష్టత పేదల పట్ల జాలి దయ కలిగి ఉండడమే రంజాన్ ఇచ్చే సందేశం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రమం పేదలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడే

## కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడేనని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేదర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. వారు మా ట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెలకు మాత్రమే పరిమితమైందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు సరిపడా బడ్జెట్ కనబడ డం లేదని మండిపడ్డారు. యువతకు మరోసారి మొండిచేయి చూపడంతో ఇది ప్రజా ప్ర భుత్వం కాదు.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దినకర్,కార్తీక్, టికానంద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి సరైన బడ్జెట్ కేటాయింపు చేయలేదని నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాష్ట్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి, నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ రా ష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి ప్రసంగంలో భారీ హామీ లు, గొప్ప పదజాలం వినిపించినా, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదన్నారు. విద్యారంగానికి కేవలం 8.22 శాతం నిధులు కేటాయించడం సరైంది కాదన్నారు. కనీసం 10 శాతం కూడా కేటాయించకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. యూనివర్శిటీలకు తగినన్ని నిధులు కేటాయించలేదన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న తరుణంలో ఖాళీలను భర్తీ చేయకుండా స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో బాధ్యత నుంచి తప్పించుకోవడం దారుణమన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకు లు శ్రీకాంత్, అభినవ్, నిఖిల్, అరవింద్‌రెడ్డి, విష్ణు ప్రసాద్, సాయికుమార్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**జైపూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

## టేకుమట్లలో ఘటన.. పండుగపూట విషాదం

రంజాన్ పండుగ సందర్భంగా స్నేహితుడిని కలిసేందుకు వస్తూ ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన ఘటన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్లలో శనివారం జరిగింది. ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ఊరు రామగుండంకు చెందిన పోరడ్ల సాయి కుమార్ (23) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫార్మా కంపెనీలో రిప్రజెంటేటీవ్‌గా పని చేస్తున్నాడు. ఉగాది పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చాడు. శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని జైపూర్ మండలం కుందారంలో ఉంటున్న తన స్నేహితుడి వద్దకు బైక్‌పై బయలుదేరాడు. టేకుమట్ల బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వచ్చి టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. టేకుమట్ల మూల మలువు వద్ద రోడ్డు పనులకు మట్టి తరలిస్తున్న మెగా కంపెనీకి చెందిన టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. కాగా, పదేళ్ల క్రితం సాయికుమార్ తండ్రి మల్లేశ్ కూడా లారీ ఢీకొని మృతి చెందాడు. కాగా, మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రమాదస్థలంలో ధర్నా నిర్వహిస్తున్నారు. న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుక్కూర్చున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# లోకేశ్వరం భక్తిశ్రద్ధలతో రంజాన్

**లోకేశ్వరం, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఈద్గా వద్ద రంజాన్ ప్రార్థనలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి.ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక నమాజ్లో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని కొనియాడారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.



# కష్టపడి పని చేసే నేతలకు పదవులు

**నిర్మల్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**



కాంగ్రెస్ పార్టీలో కష్టకాలంలో పార్టీలో ఉంటూ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిసిసిలో అవకాశం లభించిందని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన దశరథ్ అధికార ప్రతినిధిగా ఎన్నికైన ముడుసు సత్యనారాయణను శనివారం సన్మానం చేశారు. మంత్రిని కలిసిన వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసిఎస్ మాజీ చైర్మన్ ధర్మాజీ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పల మహేష్ రైతు సమన్వయ కమిటీ నిర్మల్ రూలర్ అధ్యక్షులు మల్లేష్ ఉన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

## అర్లి (బి) గ్రామంలో విషాదం

**ఆదిలాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**



అకాల వర్షాలతో పంట దిగుబడి రాక అప్పుల బాధతో మనస్తాపం చెంది ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ రూరల్ మండలం అర్లి(బి)కి చెందిన రైతు తుడుం గణపతి (63) తన ఐదు ఎకరాల భూమిలో సోయా, మరో 14 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేశారు. గత ఏడాది అకాల వర్షాలతో పంట దిగుబడి రాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవలే ఆదిలాబాద్ మార్కెట్ యారో తన ఆవేదనను వెళ్లగక్కుతూ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా ఇంతలోనే ఆ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. శుక్రవారం చికిత్స పొందు తూ రిమ్స్‌లో రైతు మృతి చెందాడు. కాగా సాగు భారమై, ఆర్థిక ఇబ్బం దులు తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ఈ అన్నదాత అన్నంత పని చేశాడంటూ రైతు కంటతడి పెట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

**బోథ్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం తాంసి మండల కేంద్రంలో మార్కుఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి







-మహిళా పోలీసు సిబ్బందికి విశ్రాంతి గది ప్రారంభం
-బోథ్ పోలీస్ స్టేషన్ పరిశీలన
-ప్రజా సమస్యలను విపిఓ ద్వారా పరిష్కరించాలి
-మండలంలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చూడాలి
- రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**బోథ్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మహిళల భద్రత, రక్షణ చర్యలు పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు, జిల్లా పోలీసు యంత్రాంగం మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం బోథ్ పోలీస్ స్టేషన్ నందు మహిళా పోలీసు సిబ్బంది నిత్యవసర అవసరాల నిమిత్తం ప్రత్యేకంగా నూతన గదిని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వేద మంత్రోచరణల నడుమ ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుళ్లు సిహెచ్ లైలా, కోవ నవ్య, హోంగార్డ్ జయ శ్రీలతో రిబ్బన్ కట్ చేయించి, పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన గదిని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. మహిళల రక్షణకై షీ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. విపిఓ విధానాన్ని అమలు చేస్తూ గ్రామస్థాయిలో జరిగే ప్రతి అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు దిశగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మండల పరిధిలో గంజాయి లేకుండా గంజాయి రహిత జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని అదేవిధంగా గుడుంబా లేకుండా, ప్రభుత్వ రాహితీ బియ్యం అక్రమంగా తరలకుండా, పశువుల రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, మండలంలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. పెండింగ్ కేసులు పూర్తి చేసి చార్జిషీట్‌లు దాఖలు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించే విధంగా విదుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. విధులలో నీతి నిజాయితీని కనబరచాలని, అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సిఐ గురుస్వామి,బోథ్ ఎస్ఐ పురుషోత్తం, బజార్హత్నూర్ ఎస్సై సంజయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ర

# గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగించవద్దు



**ఆదిలాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

వాణిజ్య సముదాయాల వద్ద అవగాహన సమావేశం
వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్

పట్టణంలో గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న ఘటనలు గమనించబడిన నేపథ్యంలో, శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాణిజ్య సముదాయాల వద్ద అవగాహన కల్పించబడింది. ఈ అవగాహన సదస్సులో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ బి. సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ బి. సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం సబ్సిడీతో ప్రజలకు అందిస్తున్న గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు మరియు ఇతర వ్యాపార సంస్థల్లో వినియోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమే కాకుండా ప్రజల ప్రాణ భద్రతకు కూడా ముప్పు కలిగిస్తాయని తెలిపారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్ల గ్యాస్ లీకేజీ, అగ్ని ప్రమాదాలు వంటి ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. ఇకపై ఎవరైనా గృహ వినియోగ గ్యాస్‌ను అక్రమంగా వాణిజ్య ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఇటువంటి అక్రమ వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజ భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, హోటల్ యజమానులు మరియు స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగనాథ్, అశోక్, అఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అమ్మ ఒడికి దూరమై..
# అనాథగా పత్తి చేనులో

వెలుగుచూసిన అమానవీయ ఘటన
లోకం తెలియని పసికందుపై కనికరం లేనితనం
కాగజ్‌నగర్ శివారులో విషాదం
మృత్యువును జయించిన పసిప్రాణం
ముళ్లపొదల్లో విసిరేసినా చెక్కుచెదరని జీవం!

**కాగజ్‌నగర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

నవమాసాలు మోసి, ప్రాణం పోసిన కన్న తల్లే కాలయముురాలైందో లేక సామాజిక భయమో తెలియదు. కానీ పసిపాప పొలం బాటలో కనిపించింది. కళ్లు కూడా విప్పని ఆ పసికందును గుడ్డలో చుట్టి, పత్తి చేనులో విసిరేసిన అమానవీయ ఘటన కాగజ్‌నగర్ మండలంలో వల్లగొండ గ్రామపంచాయతీ పరిధిలోని సీతానగర్ శివారులో వెలుగుచూసింది. పత్తి చేనులో వెళ్లిన మహిళకు శిశువు ఏడుపు వినపడటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి గ్రామస్థులను అందరిని పిలిచింది. ఇవాళ ఉదయం పత్తి మొక్కల మధ్య గుడ్డలో చుట్టి ఉన్న పసికందు కనిపించింది. చలిని, పురుగు పుట్రను లెక్కచేయకుండా ఆ బిడ్డను అక్కడ వదిలేసిన తీరును చూసి గ్రామస్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందివ్వడంతో స్పందించిన పోలీసులు ఆ పాపను వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అదృష్టవశాత్తూ ఆ పసి ప్రాణం ముప్పు నుంచి తప్పించుకుంది. అనంతరం ఆ శిశువును బాలల సంరక్షణ శాఖ అధికారులకు అప్పగించారు. కన్నబిడ్డను ఇలా అనాథగా వదిలేయడం క్షమించరాని నేరం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘాతుకానికి పాల్పడిన అజ్ఞాత వ్యక్తుల కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు. లోకం తెలియని ఆ పసికందు చేసిన తప్పేంటి ఆడబిడ్డ అని భారంగా భావించారా లేక అక్రమ సంబంధం దాచుకోవడానికి చేసిన ప్రయత్నమా కారణం ఏదైనా కానీ ఒక ప్రాణాన్ని పత్తి చేనులో గాలికి వదిలేసిన ఆ కసాయి వ్యక్తులకు కఠిన శిక్ష పడాల్సిందేనని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్‌లో రాజీనామా పర్వం..!

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో సీనియర్ నేతల రాజీనామా పర్వం కొనసాగుతోంది. నూతన కాంగ్రెస్ జిల్లా కమిటీ ఎంపికపై అసంతృప్తితో కమిటీలో తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని కాంగ్రెస్ సీనియర్ నేత మునీర్ అహ్మద్ శుక్రవారం డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి రాజీనామా చేయగా.. ఇప్పుడు తాజాగా శనివారం ఆ పార్టీ సీనియర్ నేత రాపర్తి మురళి డీసీసీ ఎగ్జిక్యూటివ్ పదవికి రాజీనామా చేశారు. అనేక సంవత్సరాలుగా పార్టీ జెండాను మోస్తూ.. పార్టీ కష్టసుఖాల్లో పని చేసిన సీనియర్ నేతలు.. కార్యకర్తలను సంప్రదించకుండా ఏకపక్షంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా కమిటీ రద్దు చేసి, సీనియర్ నాయకులకు చేయాలని డిమాండ్ చేశారు.

# గంజాయి సాగుదారుడిని అరెస్టు చేసిన పోలీసులు

## రిమాండ్‌కు తరలింపు

**నార్నూర్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

గంజాయి సాగు చేసిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఉట్నూర్ సీఐ ఎం.ప్రసాద్ తెలిపారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాలేపూర్ గ్రామానికి చెందిన ఎం.బాలాజీ అనే వ్యక్తి గంజాయి సాగు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో పోలీస్, రెవెన్యూ శాఖ సిబ్బందితో వ్యవసాయ క్షేత్రంపై దాడులు నిర్వహించామని వెల్లడించారు. తనిఖీలో పంట పొలంలో 24గంజాయి మొక్కలను లభించాయని, సుమారు ఒక్కో మొక్క ఆరు అడుగుల ఎత్తు పెరిగాయని వివరించారు. వాటి విలువ రెండు లక్షల నలభై వేలు ఉంటుందని అంచనా వేశారు. బాలాజీ పై కేసు నమోదు చేశామన్నారు. పరారీలో ఉన్న నిందితుడిని శనివారం పట్టుకుని రిమాండ్‌కు తరలించామన్నారు. గంజాయి సాగు, రవాణా, విక్రయిస్తూ పట్టుబడినట్లయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, ఏఎస్సై గణపతి, కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి, కృష్ణ, స్వరాజ్ కుమార్ ఉన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ఆసిఫాబాద్, మార్చి 21 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శనివారం కెరమెరి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కెరమెరి నుండి ఆసిఫాబాద్ వైపు అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా.. 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. బియ్యం వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్ మధుకర్.. వాహన యాజమాని మహమ్మద్ రియాజ్ ఖాన్‌పై కేసు నమోదు చేశారు.

